తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
01 మే 2026
Follow :



# ఈవ్‌టీజింగ్‌పై షీ టీమ్స్ ఉక్కుపాదం

**ఏప్రిల్ నెలలో 8 ఎఫ్ఐఆర్‌లు, 8 ఈ పెట్టి కేసులు**

**56 మందికి కౌన్సెలింగ్.. 40 అవగాహన కార్యక్రమాలు**

**మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు**



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** జిల్లాలో మహిళలు, బాలికల భద్రత కోసం షీ--టీమ్స్ కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఏప్రిల్ నెలలో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడిన వారిపై 8 ఎఫ్ఐఆర్‌లు, 8 ఈ-పెట్టి కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తూప్రాన్ సబ్‌డివిజన్‌లో 16 మంది, మెదక్ సబ్‌డివిజన్‌లో 40 మంది.. మొత్తం 56 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. మహిళలను గౌరవించాలని, చట్టవిరుద్ధ చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బస్‌స్టాప్‌లు, రద్దీ ప్రాంతాల్లో షీ-టీమ్స్ ఆధ్వర్యంలో 40 అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, బాల్యవివాహాల నిరోధంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎవరైనా మహిళలను వేధించినా, అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్-100 లేదా షీ-టీమ్ వాట్సాప్ నంబర్ 8712657963కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండకముందే బాలికల వివాహాలు జరిగితే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ పనిచేస్తోందని, మానవ అక్రమ రవాణా, ఆర్గనైజ్డ్ నేరాలపై సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు**

మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2023 నవంబర్ 19న జరిగిన హత్య కేసులో నిందితుడు సూరజ్‌కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ జీవిత ఖైదుతో పాటు రూ.5,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. గీత ప్యానల్ ప్రొడక్ట్ కంపెనీలో పనిచేస్తున్న సూరజ్, రజిని దేవి అక్కడే నివసిస్తూ జీవనం సాగించేవారు. వీరి మధ్య కొంతకాలంగా వ్యక్తిగత విభేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో 2023 నవంబర్ 19న ఆవేశానికి లోనైన సూరజ్, రజిని దేవిని చీరతో గొంతు బిగించి హత్య చేసి పారిపోయాడు. ఈ ఘటనపై కంపెనీ ప్రతినిధి ఫిర్యాదు మేరకు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి కేసు నమోదు చేశారు. అప్పటి తూప్రాన్ సీఐ శ్రీధర్ సంఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, అన్ని సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు. అనంతరం ప్రస్తుత దర్యాప్తు అధికారి రంగా కృష్ణ కోర్టులో సాక్ష్యాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్ బలమైన వాదనలు వినిపించడంతో, కోర్టు నిందితుడికి జీవిత ఖైదు విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్సై విట్టల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి సహకరించినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# మహిళా కార్మికులతో యాజమాన్యం దురుసు ప్రవర్తన

**ఎమ్మెస్ ఇండస్ట్రీస్ ముందర ధర్నా చేపట్టిన మహిళా కార్మికులు**

**దురుసుగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సైకి ఫిర్యాదు**

**పుల్కల్, ఏప్రిల్ 30 ( జనం సాక్షి)** : మహిళా కార్మికులపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, వ్యక్తిగతంగా దూషించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గురువారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని ఎస్ ఇటిక్యాల సమీపంలో ఉన్న ఎమ్మెస్ ఇండస్ట్రీస్ ముందర మహిళా కార్మికులు ధర్నాకు దిగారు. అలాగే అంతటితో మహిళా కార్మికులు పుల్కల్ పోలీస్ స్టేషన్లో దురుసుగా మాట్లాడిన వ్యక్తిపై పుల్కల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మహిళా కార్మికురాలును అని చూడకుండా కాంట్రాక్టర్ సూపర్వైజర్ రవి పలుమార్లు అదేవిధంగా మాట్లాడిన యాజమాన్యం హెచ్ఆర్ మేనేజర్ కిరణ్ గౌడ్ కూడా పట్టించుకోవడం లేదన్నారు. కాంట్రాక్ట్ సూపర్వైజర్ శ్రీనివాస్ గౌడ్ రవిని విధుల్లోంచి తొలగిస్తేనే మేము విధుల్లోకి వెళ్తామని మహిళా కార్మికులు కంపెనీ ముందర భీష్మించు కూర్చున్నారు. గత పది సంవత్సరాలుగా యాజమాన్యం మహిళల పట్ల చులకనగా చూస్తోందన్నారు. యాజమాన్యం స్పందించి రవిని తొలగిస్తేనే, మేము విధుల్లోకి చేరుతామన్నారు. హెచ్ ఆర్ మేనేజర్ కిరణ్ గౌడ్ కు తెలిపిన కాంట్రాక్టర్లకే వత్తాసు పలుకుతున్నారని మహిళా కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవేళ కిరణ్ గౌడే వాళ్ళ వెనక ఉండి ఈతతంగం నడిపిస్తున్నారని మహిళా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని రోజులైనా సరే మాకు న్యాయం జరిగే వరకు విధుల్లో చేరే ప్రసక్తే లేదని వారు వాపోయారు. పుల్కల్ ఎస్సై విశ్వజన్ యాజమాన్యం ను పిలిపించి నచ్చచెప్పిన మహిళా కార్మికులు ససే మీరా అన్నారు. మహిళా కార్మికులకు సరైన సేఫ్టీ లేకపోయినా విధులు కొనసాగిస్తున్న కానీ, మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడడం ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు కాంట్రాక్ట్ సూపర్వైజర్లు ముఖ్యమా లేదా 300 కార్మికులు ముఖ్యమో మీరే తెలుసుకోవాలని యాజమాన్యం ను హెచ్చరించారు.

**దిగొచ్చిన యాజమాన్యం**

వారం రోజులు సమయం ఇవ్వండి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని కాంట్రాక్ట్ సూపర్వైజర్ రవిని సస్పెండ్ చేస్తామని మహిళా కార్మికులకు హామీ ఇచ్చారు. మీ యాజమాన్యంపై మాకు నమ్మకం లేదు ముందు సస్పెండ్ చేయండి అప్పుడు కానీ విధుల్లో చేరుతాం, అప్పటివరకు విధుల్లో చేరే ప్రసక్తే లేదన్నారు.

# నేరాల నిర్మూలనకై,శాంతి భద్రతల పరిరక్షణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం


**డీఎస్పీ వై మొగిలయ్య**



**మల్దకల్ ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గద్వాల్ డీఎస్పీ వై. మొగిలయ్య ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంకమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 65 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని గ్రామంలో నివసిస్తున్న వారి వివరాలు సేకరించారు. గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవరైనా నివసిస్తున్నారా, అనుమానాస్పద వ్యక్తులు ఉన్నారా అనే అంశాలపై పరిశీలన చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను, ఒక ఆటో, ఒక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ వై.మొగిలయ్య మాట్లాడుతూ నేరాల నిర్మూలన, ప్రజల రక్షణ,ప్రజల్లో భద్రతాభావం కల్పించడమే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కాలనీల్లోకి కొత్తగా వచ్చిన వ్యక్తులు, నేరస్తులు గ్రామంలో షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం ఈ కార్యక్రమాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో స్వీయ రక్షణ కోసం స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలోగద్వాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.శ్రీను,గద్వాల సర్కిల్ ఎస్సైలు శ్రీహరి, శ్రీకాంత్,కళ్యాణ్ కుమార్,నందికర్,శేఖర్ గౌడ్, శ్రీనివాస్, జహంగీర్,సర్కిల్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
01, మే, 2026



# TGMR జీజ మెదక్ G-1 స్ప్లాష్ క్రీడా సమ్మర్ క్యాంప్

- రాష్ట్రస్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు
- ఉమ్మడి మెదక్ జిల్లా లో పది మైనారిటీ పాఠశాల లో గల 155 మంది విద్యార్థులు పాల్గొన్నారు
- 150 మంది పిల్లలు, పీడీ, పీటిలు, ట్రైనింగ్, క్లాస్, నిర్వహణ
- 900 మార్కులకు పైగా సాధించిన మొత్తం 26 మంది విద్యార్థులను సత్కరించారు
- కాలేజ్ సిబ్బందిని వారి కృషిని ప్రిన్సిపాల్ సురేఖ గాను అభినందించారు



**మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 30, (జనంసాక్షి):** తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, మెదక్ (గర్ల్స్--1)లో 2026 ఏప్రిల్ 18 నుండి 30 వరకు నిర్వహించిన స్ప్లాష్ క్రీడా ముఖ్య అతిథి శ్రీమతి రాధిక భూపతి మున్సిపల్ చైర్‌పర్సన్, మెదక్ జనాబ్ నయీముద్దీన్ సాహెబ్, ఏ.ఫ్ ఓ మెదక్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఆఫీస్ ర్, ఆర్.ఎల్.సీ శ్రీమతి దివం బహుమతి, విజిలెన్స్ టీం శ్రీ జగదీశ్వర్ రెడ్డి, జనాబ్ గౌస్ పాషా సాహెబ్, అకాడెమిక్ కోఆర్డినేటర్ శ్రీ వసీమ్‌ఉద్దీన్ సాహెబ్, షమ్స్ ఉన్నిసా ఆరిఫ్ సాహెబా కౌన్సిలర్, నస్రీన్ బేగం కౌన్సిలర్, అనీస్ ఫాతిమా ఇమ్దాద్ అలీ కౌన్సిలర్, గౌస్ ఖురేషీ కౌన్సిలర్, జుబేర్ కౌన్సిలర్, డా. ఒమర్ ఖాన్ (మమ్ మమ్ ఏ  అధ్యక్షులు), మొహమ్మద్ వసీమ్ సాహెబ్ (గంగా జమునా తహజీబ్ సోషల్ సర్వీసెస్ మెదక్ అధ్యక్షులు), జియో ఇస్లామిక్ ఆర్గనైజేషన్ అయేషా టీమ్, జనాబ్ సమీయుద్దీన్ మాజీ కౌన్సిలర్, ముజీబ్ (మైనారిటీస్ మాజీ అధ్యక్షులు), ఉమర్ (మాజీ కో-ఆప్షన్ సభ్యులు, ఈ కార్యక్రమం లో మెదక్ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సురేఖ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, స్ప్లాష్ సమ్మర్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించిన విధానాన్ని వివరించారు. ఈ 12 రోజుల క్యాంప్‌లో నిర్వహించిన క్రీడలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, మరియు ప్రేరణాత్మక ఉపన్యాసాలు, ఇందులో ప్రేరణాత్మక ప్రసంగకర్తలు శ్రీమతి స్వేతా చౌదరి (అడ్వకేట్, భరోసా సెంటర్ లీగల్ అడ్వైజర్), షీ టీమ్ శ్రీమతి ప్రమీల, విజయ్, మెదక్ ప్లాన్ ఇండియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, శ్రీమతి గంగాధర్ (చైల్డ్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్) మొత్తం కాలేజ్ సిబ్బంది, పీడీలు, పీఈటీలు, నర్సింగ్ అధికారులు మరియు సిబ్బంది కృషిని ప్రశంసించారు. అనంతరం ఆర్.ఎల్.సీ శ్రీమతి బహుమతి, విజిలెన్స్ టీం సభ్యులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్ప్లాష్ సమ్మర్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు కాలేజ్ యాజమాన్యాన్ని అభినందించారు. వార్డ్ కౌన్సిలర్ కూడా ప్రసంగించి, మైనారిటీ తల్లిదండ్రులు తమ పిల్లలను మైనారిటీ రెసిడెన్షియల్ కాలేజీలలో చేర్పించాలని సూచించారు. ప్రసంగాల అనంతరం సత్కరించారు. రాష్ట్ర స్థాయి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులను విద్యా ప్రావీణ్యానికి గాను సన్మానించారు. ఈ క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పీడీలు మరియు పీఈటీలు పతకాలు అందజేశారు. ఆనందోత్సాహాలతో స్ప్లాష్ సమ్మర్ క్యాంప్ 2026లో భాగస్వాములైన విద్యార్థులు, సిబ్బంది   తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన 99 రోజుల ప్రగతి ప్రణాళిక  సమర్థవంతంగా అమలు

**- మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్**






మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 30 ( జనం సాక్షి ): 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బాలల సంరక్షణపై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ను సంబంధిత సంక్షేమ అధికారి హేమ భార్గవి తో కలిసి మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల సంరక్షణ పై జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సంక్షేమవారం సమర్థవంతంగా అమలు చేయడంపై అభినందనీయం అని కొనియాడారు. బాలల సంరక్షణ ఎగ్జిబిషన్ ను పిల్లలకు ప్రతిరోజు సందర్శించే విధంగా చూడాలని పిల్లలకు న్యాయపరమైన హక్కులు, ఆరోగ్యం, విద్య మరియు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు, పిల్లల అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు .ఓ హేమ భార్గవి. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారి సేవలు అభినందనీయం

**- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్**




**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** జిల్లా విద్యాధికారి ఆర్ల విజయ విధి నిర్వహణలో చేసిన సేవలు అభినందనీయమని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఉద్ఘటించారు. గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యాశాఖ సిబ్బంది ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన పదవి విరమణ అభినందన సభలో వారు మాట్లాడారు. 2023లో ఏడిగా జిల్లాలో బాధ్యతలు స్వీకరించి విద్యాశాఖలో క్రియాశీల అధికారిగా తన పాత్రను పోషిస్తూ విధి నిర్వహణలో సంపూర్ణ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఉత్తమ అధికారిగా ప్రశంసలు పొందిన సందర్భాన్ని గుర్తు చేశారు. గత ఆరు నెలలుగా జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టి అధికారులతో కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల నేతలతో సమన్వయం చేసుకుంటూ ఈ ఏటా స్థానిక వెస్లీ కళాశాలలో తన ఆధ్వర్యంలో జరిగిన విజ్ఞాన సదస్సు బ్రహ్మాండంగా నిర్వహించిన డీఈవో సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. పదవ తరగతి పరీక్షలలో జిల్లాలో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తాను విశేష కృషి చేశారని అన్నారు. అనంతరం టీఎన్జీవో జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు సతీష్ రావు, సత్యనారాయణ రెడ్డి లతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ అభినందన సభలో అధికారులు సుదర్శన మూర్తి, రాజిరెడ్డి, లక్ష్మీకాంత్ రాజ్, నవీన్, జ్యోతి, జగదీశ్వరి, శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నేతలు పద్మారావు, రాజగోపాల్ గౌడ్, శివయ్య, సంతోష్, సామ్య నాయక్, శ్రీనివాస్, రాజు, అశోక్, తెరసం అధ్యక్షురాలు కవిత, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, తదితర ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా విద్యాధికారిగా ఎస్. రాజాకు అదనపు బాధ్యతలు



**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** మెదక్ జిల్లా విద్యాధికారిగా స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. రాజాకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు మెదక్ జిల్లా విద్యాధికారిగా పనిచేసిన విజయ ఏప్రిల్ నెలాఖరు తో పదవి విరమణ చేశారు. ఎస్. రాజా మెదక్ పదవి యొక్క పూర్తి అదనపు బాధ్యతలు తక్షణమే అమలులోనికి వచ్చాయి. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ బాధ్యతలు కొనసాగుతారు. కామారెడ్డి బాధ్యతతో పాటు మెదక్ జిల్లా విద్యాధికారి అదనంగా ఉంటుంది.


## కేంద్రం ఏర్పాటుకు... ఎంపీకీ వినతి




**పాపన్నపేట, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** కొడపాక గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం (డీసీఎంఎస్) ఏర్పాటు చేయాలని గురువారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు మండల భాజపా శ్రేణులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. క్రాప్ ఎక్కువగా ఉన్నందున రైతుల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని సౌకర్యవంతంగా ఉండేలా కలెక్టర్ గారితో మాట్లాడి నూతన కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపినట్లు వారు వివరించారు. పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్ చారి,ప్రధాన కార్యదర్శి గొల్ల నాగభూషణం,,ఉపాధ్యక్షుడు బొక్కల భాగేష్,బీజేవైఎం మండల అధ్యక్షుడు జగదీష్,మైనార్టీ మోర్చా అధ్యక్షుడు గౌస్ పాషా ఉన్నారు.

## పరికిబండ ముదిరాజ్ సంఘం ఎన్నిక

**తూప్రాన్ ఏప్రిల్ 30 (జనంసాక్షి):**
మనోహరాబాద్ మండలం పరికిబండ ముదిరాజ్ సంఘం  నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులు గా ఏమ మల్లేష్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు గా తలారి రమేష్ ముదిరాజ్ కార్యదర్శిగా చెంది అర్జున్ ముదిరాజ్, కార్యవర్గం సభ్యులుగా చింతల మహేష్, పిట్ల శేఖర్,గోసు సత్యనారాయణ, చింతల ప్రశాంత్, బౌరంపేట పెద్ద కృష్ణ, తలారి సిద్ధిరాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను సొసైటీ ఎలక్షన్ అధికారి రామా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చింతల ఆనంద్ ముదిరాజ్, మడుగు పెంటేష్ ముదిరాజ్, పిట్ల కృష్ణ ముదిరాజ్,ఏమ నాగరాజు ముదిరాజ్, పిట్ల ఆంజనేయులు ముదిరాజ్, మడుగు ఆంజనేయులు ముదిరాజ్, మరియు ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఎచ్ ఎం ఉదారత...
# విద్యార్థుల భవిష్యత్ కోసం స్వచ్ఛందంగా సమ్మర్ క్యాంప్




**కృష్ణ, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలనే లక్ష్యంతో కృష్ణ మండలంలోని హిందూపూర్ పాఠశాల ఎచ్ ఎం ఉమేశ్వర్ తన ఉదారత చాటుకుంటూ స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. సుమారు 70 మందికి పైగా విద్యార్థులు ఈ క్యాంప్‌లో పాల్గొని విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సమ్మర్ క్యాంప్ నిర్వహణ కోసం హెడ్మాస్టర్ ఉమేశ్వర్ తమ స్వంత ఖర్చులతో ఉపాధ్యాయులను నియమించడం విశేషం. విద్యార్థుల అభివృద్ధి కోసం ఆయన చూపుతున్న అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతిరోజూ ఉదయం 8:00 గంటల నుండి 10:45 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ, విద్యార్థుల్లో విద్యపట్ల ఆసక్తి పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కన్నడ,తెలుగు మీడియం విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో బోధన అందిస్తున్నారు. ఈ క్యాంప్‌లో తెలుగు సుప్రియ, గణితం ప్రియాంక,హిందీ కవిత,ఆర్ట్ , క్రాఫ్ట్ వసుంధర, హ్యాండ్ రైటింగ్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ సమ్మర్ క్యాంప్ కేంద్రాన్ని మండల విద్యాశాఖ అధికారి నిజాముద్దీన్ సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి క్యాంప్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో సమ్మర్ క్యాంప్ నిర్వ హిస్తున్న హెడ్మాస్టర్ ఉమేశ్వర్‌ను అభినందించారు. ఎంఈ ఓ నిజామొద్దిన్ వెంట సి ఆర్పీ అమీన్ రెడ్డి ఉన్నారు. పాఠశాల అంటే కేవలం భవనం కాదు విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణం జరిగే పవిత్ర స్థలం" అనే భావనతో హెడ్మాస్టర్ ఉమేశ్వర్ చేస్తున్న సేవలు నిజంగా అభినందనీయం అని తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.

## రైతు ముంగిట్లో
# శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి





**మాగనూర్ (జనంసాక్షి):** మాగనూరు మండలం మద్దిపల్లి గ్రామం రైతు వేదికలో, రైతు ముంగిట్లోశాస్త్రవేత్తల కార్యక్రమం గురువారం రోజు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం నారాయణపేట్ (TRVK) వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను శాస్త్రవేత్తలు తెలియజేశారు. అదేవిధంగా వచ్చే వానాకాలం సాగుకు కావలసిన సలహాలు సూచనలను తెలియజేశారు. యూరియా వాడకాన్ని సిఫారసు మేరకు వాడాలని చెప్పారు. మరియు ప్రతి పంటలో ఎరువుల యాజమాన్యాన్ని పాటించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. పచ్చి రొట్ట ఎరువులు వేపపిండి ఎరువు, కోళ్ళ ఎరువు, వావిసాకుల ఎరువు జీవ శిలీంధ్రాలు, అంతర పంటలు, నేల శుద్ధి వాటిని పాటించాలని తెలియజేశారు. ఇందులో భాగంగా సుదర్శన్ గౌడ్, మండల వ్యవసాయ శాఖ అధికారి వారు మాట్లాడుతూ కలుపు యాజమాన్యం, కలుపు మందులు వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, విత్తన నాణ్యత మరియు రకల ఎంపిక గురించి తెలియజేశారు. డా. బి.శైల, సస్యరక్షణ శాస్త్రవేత్త నీటి యాజమాన్యం,పంటల వైవిధ్యీకరణ, పురుగుల మందులు వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధిక, గ్రామ సర్పంచ్ రఘువీర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డీఈఓకు అభినందనలు తెలియజేసిన ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నేతలు





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే నాగర్కర్నూల్ జిల్లా ద్వితీయ స్థానంలో నిలవడంలో విశేష కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ని జిల్లా ఉపాధ్యాయ జేఏసీ సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది. రమేష్ కుమార్ నాగర్ కర్నూల్ విద్యా శాఖను నిరంతరం అంకిత భావంతో పర్యావేక్షించడం, అట్లాగే ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఉత్తమ బోధన జరిగేటట్టుగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఉదయము సాయంత్రము ప్రత్యేక తరగతులు నిర్వహించడమే కాకుండా వారాంతపు, మాసాంతపు పరీక్షలు, రెండు గ్రాండ్ టెస్టులు నిర్వహించి ఫలితాలను సమీక్షించి వెనకబడిన విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వడం వల్లనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని జేఏసీ అధ్యక్షులు డి సత్యనారాయణ రెడ్డి, జేఏసీ కార్యదర్శి శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శి విజయ్ కుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, సహకరించిన తల్లిదండ్రులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో కూడా ఇట్లాగే కష్టపడి పనిచేసి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్ గుడిపల్లి నిరంజన్, జిహెచ్ఎం వెంకటరమణ, వెంకటయ్య, రవీందర్, సాయి రెడ్డి, జిహెచ్ఎం తిరుపతయ్య, బాలు, సామ రమేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీరుస్తున్న రాముడు



**అయిజ ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** అయిజ మున్సిపాలిటీ కర్నూల్ చౌరస్తాలో పట్టణానికి చెందిన తెలుగు జానకమ్మ రాముడు దంపతులిద్దరూ చెరుకురసం వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.గత నాలుగు సంవత్సరాలుగా వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీరుస్తూ, ప్రజలందరి చేత మన్ననలను పొందుతున్నాడు. నిరుపేదైనటువంటి రాముడు చలివేంద్రాన్ని నిర్వహించడం, చౌరస్తాయందు నిరంతరం ప్రజల రద్దీ ఎక్కువ కొనసాగుతుండడం చాలాసార్లు గమనించిన రాముడు, ప్రజల దాహార్తిని తీర్చడానికి రెండు మట్టి కుండలు ఏర్పాటు చేసి వేసవికాలం ముగిసే వరకు ప్రజల దాహార్తిని తీరుస్తున్నాడు. ఎటువంటి ప్రచార ఆర్భాటాలు లేకున్నా నిరంతరం ప్రజల దాహార్తిని తీర్చడమే తనకు దేవుడిచ్చిన గొప్ప వరమని వినమ్రంగా తెలుపుతున్నాడు. తనకు వచ్చిన సంపాదనలో కొంత భాగాన్ని ప్రజాసేవకు ఖర్చు వినియోగిస్తుండటం గొప్ప విషయం అని ప్రతి ఒక్కరూ ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేస్తున్నారు.

## నిర్వాసితులకు
# మూడు రోజుల్లో పరిహారం ఇవ్వడం ప్రారంభిస్తాం

**- మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరిగారు హామీ**



**మక్తల్, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** మక్తల్- నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల్లో భాగంగా నిర్వాసితులైన ఊట్కూరు, పేరపల్ల రిజర్వాయర్‌లలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు వెంటనే పరిహారం డబ్బులు ఇప్పించాలని నిర్వాసిత సంఘం నాయకులు, రైతులు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూడు రోజులలో పరిహారాన్ని ప్రారంభించిన తర్వాతే పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన వారిలో నిర్వాసితుల సంఘం నాయకులు జి. వెంకట్రాంరెడ్డి, యం. గోపాలరెడ్డి, ఉట్కూర్ రైతు నాయకులు వై. జనార్ధన్ రెడ్డి, యం. బాలిరెడ్డి రైతులు జెసిబి తిప్పన్న, కర్రెమోళ్ల వెంకటేష్, ఎండి.బికార్ తదితరులు పాల్గొన్నారు.

## పనిప్రదేశంలో
# కనీసవసతులు ఏర్పాటు చేయాలి

**అమరచింత (జనంసాక్షి):** మండలంలోని నాగల్ కడుమూరు గ్రామం లో కూలీలతో తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘశీ వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్.అజయ్ మాట్లాడుతు. ఉపాది పని ప్రదేశంలోకనీసవసతులు మంచినీరు. టెంట్ సౌకర్యం. ప్రతి రోజు ఓ.ఆర్.యస్. ప్యాకెట్‌ల పంపిణీ ఏమాత్రం ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పతకం పేరును.వికసిత భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజివికా మిషన్ వీబిజి రామ్. గా మార్చడం సరికాదని విమర్శించారు కొత్త పతకం ను రద్దు చేయాలనీ డీమాండ్ చేశారు. కేంద్రం 60%రాష్ట్రశీ 40%.నిధులను భరించాలనే నిబంధన సరికాదని పాత పద్దతి లాగానే కేంద్రం 90%రాష్ట్రశీ 10%నిధులను అమలు చేయాలనీ కోరారు. పని ప్రదేశం లో మట్టి కుండా లతో నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ అన్నారు. టెంట్ సౌకర్యం. పారా తట్ట బుట్ట. ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ తో పాటు ఏప్రిల్ మే నెలలకు వేసవి అలవెన్స్ లు ఇవ్వాలని. పని ప్రదేశం లో వడ దెబ్బకు చనిపోయే కూలీలకు 10లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని డీమాండ్ చేశారు.వారం వారం పే స్లీపులు 15రోజులకు ఒకసారి వేతనాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాదికి 200పనిదినాలు. రోజు కూలి 600చెల్లించాలని. ఫోటో కాప్చర్ విధానం రద్దు చేయాలనీ. కెవైసి సిస్టం ఉన్నందున ప్రతి గ్రామం లో ఆధార్ క్యాంపులు పెట్టి కూలీల ఆధార్ కార్డులు అప్డేట్ చేయాలనీ సూసించారు. ఈ కార్యక్రమంలొ.కెవిపియస్. మండల ఉపాధ్యక్షులు. యస్. విజయ్.డోలుసతీష్. సువమ్మ బుచ్చన్న. నర్సింహా ఖాసీశీ పద్మ సుజాత అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రం.... దాహార్తిని తీర్చే కేంద్రం




**వడ్డేపల్లి ఏప్రిల్ 30 (జనంసాక్షి):** పలు పనుల నిమిత్తం, కూలీ పనులు చేసుకుంటే మండే ఎండల్లో కూడా పనిచేసే పేదలకు ఉపయోగపడే విధంగా చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తెలిపారు. గురువారం వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లో రెండు చోట్ల చలివేంద్రాలను ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం, బాగోగులను ఎప్పుడు దృష్టిలో ఉంచుకొని, వారి శ్రేయస్సు కోసం పూనుకొంటుందని అన్నారు. వేసవికాలం గడిచే వరకు చలివేంద్రాలలో మజ్జిగ అందించి పేదల దాహార్తిని తీర్చనున్నట్లు ఆయన తెలిపారు. బయటకు వెళ్లేవారు ప్రతి ఒక్కరూ తగినంత నీటిని తీసుకోవాలని, మండే ఎండల కారణంగా అత్యవసరం అనుకుంటేనే బయటకు వెళ్లాలని ఆయన సూచించారు. తలకు టోపీ, ఇతర జాగ్రత్తలను పాటించాలన్నారు. కార్యకర్తలు కూడా చాలాచోట్ల ప్రజల దహార్తిని తీర్చేందుకు పలు రకాల సేవా కార్యక్రమాలను చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప సిఐ శంకర్, ఎస్ ఐ నాగ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కె.టి.దొడ్డిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం



**కేటీదొడ్డి, ఏప్రిల్ 30(జనంసాక్షి):** గద్వాల నియోజకవర్గం కె.టి. దొడ్డి మండల కేంద్రంలో లబ్ధిదారురాలు మాధవి నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దంపతులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందిస్తోందని, నియోజకవర్గంలో మొదటి విడతగా 3,500 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. దాదాపు 2,000 ఇళ్ల నిర్మాణం తుది దశలో ఉందని, త్వరలో రెండో విడతలో అర్హులైన మిగతా వారందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇల్లు కట్టుకుంటే నిధులు రావనే అపోహలను నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తమ కల నిజం చేసినందుకు లబ్ధిదారులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల మాజీ చైర్మన్ గట్టు తిమ్మప్ప మార్కెట్ చైర్మన్ హనుమంతు, మండల నాయకులు ఉరుకుందు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గోపాల్‌పేటలో మహిళ అదృశ్యం

**- భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు**



**రేవల్లి, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** గోపాల్ పేట మండల పరిధి లోని చెన్నూరు గ్రామానికి చెందిన పానుగంటి దానమ్మ (55) అనే మహిళ గత నాలుగు రోజులుగా కనిపించకుండా పోయినట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి భర్త పానుగంటి పోషయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 26వ తేదీన సాయంత్రం 5 గంటల సమయంలో ఇంటి పనుల నిమిత్తం బయటకు వెళ్లిన దానమ్మ, తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం బాధితురాలి భర్త గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దానమ్మ అదృశ్యమయ్యే సమయానికి ఎరుపు రంగు చీర, జాకెట్ ధరించి ఉందని, సుమారు 5.2 అడుగుల ఎత్తు, గోధుమ రంగు ఛాయ కలిగి ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఘనంగా విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**వీపనగండ్ల, మే 1 (జనంసాక్షి) :** వీపనగండ్లమండల పరిధిలోని సంపత్ రావుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం, రామాలయాల్లో విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వేద పండితులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేశారు. పండితుల మంత్రోత్సవాల మధ్య ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను తిలకించారు. ఆలయాల్లో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తుల దాతల సహకారంతో ఉత్సవాలు నిర్వహించినట్లు సర్పంచ్ ఓరె వెంకటేష్ తెలిపారు.

# పది తరగతి టాపర్లకు ఘన సన్మానం... అభినందనలు




**కృష్ణ, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** కృష్ణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణాలో పదవ తరగతి టాపర్లకు అభినందన, సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు.మండలంలో వివిధ పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచి టాపర్లుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహక బహు మతులు అందజేసి శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమం మండల విద్యాధికారి నిజాముద్దీన్ గ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా కృష్ణ మండల ఎస్సై నవీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో కృష్ణ మండలం ప్రథమ స్థానంలో నిలవడం మండలానికి గర్వకారణ మని పలువురు అభిప్రా యపడ్డారు. ఈ విజయానికి ముఖ్య భూమిక వహించిన మండల విద్యాధికారి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినం దించారు.ఈ సందర్భంగా ఎస్ఐ నవీద్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పట్ల తాము ఎంతో గర్వంగా ఉన్నామని, ఇదే పట్టుదలతో భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టాపర్ విద్యార్థులకు నగదు బహుమతులు (క్యాష్ అవార్డులు), ఫిజిక్స్ పుస్తకాలను అందజేశారు. మండల విద్యాధికారి నిజాముద్దీన్ మాట్లాడుతూ మండల ఫలితాల పట్ల తాను ఎంతో ఆనందంగా, గర్వంగా ఉన్నానని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో చేరబోయే కోర్సులు, కళాశాల విద్యాభ్యాసంలో మండల విద్యాశాఖ తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థిని ట్రాక్ చేస్తూ వారు జీవితంలో స్థిరపడే వరకు నిరంతర సహాయం అందిస్తామని పేర్కొన్నారు.అనంతరం టాపర్లుగా నిలిచిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు మండల విద్యాశాఖ ఆధ్వ ర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యా యులు నాగరాజు, అర్జున్, కుర్మయ్య, నరేందర్, రమేష్, శివరాజ్, శాలిని, కే. శ్రీనివాస్, సూర్యకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు బన్నప్ప, మహాదేవప్ప, కృష్ణ, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహబూబ్‌నగర్‌లో జాబ్ మేళా : కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 30 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి జిల్లాస్థాయిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా కలెక్టర్ సి . హెచ్. ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీన ఉదయం 9:00 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో నారాయణపేట జిల్లా యువతతో పాటు మహబూబ్నగర్, గద్వాల నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ప్రభుత్వం 6 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన పెంపొందించడం, యువజన, క్రీడా అంశాల అమలును బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి 23 వరకు యువజన, క్రీడలపై అవగాహన కల్పిస్తూ వారోత్సవాలు నిర్వహించబడతాయన్నారు.ఈ జాబ్ మేళా ద్వారా ఆయా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మే 23వ తేదీన నియామక పత్రాలు అందజేయబడతాయన్నారు.అర్హత కలిగిన జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం : టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట ఏప్రిల్ 30(జనంసాక్షి):** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు గురువారం నారాయణపేటజిల్లా కేంద్రంలోని మహిళా అభివృద్ధి, మాతా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భరోసా సెంటర్ బృందం సహకారంతో ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగ వివక్షత నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, మహిళలు మరియు బాలికల భద్రత, సోషల్ మీడియాలో వేధింపులు, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని, వారి విద్యాభ్యాసం ఆగిపోవడంతో భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని తెలిపారు. ఇటువంటి వివాహాలను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంగన్వాడి, ఆశావర్కర్లు గ్రామాలలోకి వెళ్లినప్పుడు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే సామాజిక బాధ్యతగా లోకల్ పోలీసులకు లేదా డయల్100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు, బాలికలపై జరిగే ఏ విధమైన వేధింపులైనా తక్షణమే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా జరిగే వేధింపుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని తెలిపారు.సైబర్ నేరాల నుంచి రక్షణ పొందేందుకు అవగాహన చాలా అవసరమని పేర్కొన్నారు. అలాగే, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ ధరించడం,ట్రాఫిక్ నియమాలను గౌరవించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. మహిళలు మరియు బాలికలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 112 వంటి హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ ఎస్సై శిరీష, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య,భరోసాటీం సభ్యులు రాధిక, శారద, ప్రమీల, నాగలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో టాపర్‌గా మెరిసిన ఆణిముత్యం

**ధరూర్ ఏప్రిల్ 30 (జనంసాక్షి);** ధరూరు మండలం ధరూరు గ్రామానికి చెందిన దేవరాజు బుజ్జమ్మకు దంపతుల తనయుడు అరెపోగు కిషోర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం పదవ తరగతి చదువుతున్నాడు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన పదవ తరగతి ఫలితాలలో 547/600 మార్కులు సాధించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి అరెపోగు కిషోర్ మాట్లాడుతూ. భవిష్యత్తులో ఉన్నతమైన ఉద్యోగం సాధించి, విద్యబోధన చేసిన ఉపాధ్యాయుల ఆశయాలు, తల్లిదండ్రుల కోరికలను తీర్చడమే నా ప్రధాన లక్ష్యమని పెద్దింటి అభిషేక్ తెలిపారు.

## నారాయణపేటలో ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



**నారాయణపేట ఏప్రిల్ 30 (జనంసాక్షి):** ప్రభుత్వం మీద ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వం పని చేస్తున్నదని తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేష న్ చైర్మన్ ఉబెదుల్లా కొత్వాల్ అన్నారు. గురువారం ఆయన నారాయణపేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 550 కుట్టు మిషన్లు అర్హులైన మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉబెదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తోందన్నారు. గత రెండేళ్లకు పైగా కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని, రాబోయే మూడు సంవ త్సరాల్లో మరిన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, మైనారిటీ అధికారి రషీద్, మైనార్టీ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ మైముద్ ఖురేషి,మహమ్మద్ గౌస్, సీనియర్ లీడర్ ఖజా సాబ్, దామరగిద్ద మండల సెక్రెటరీ మమ్మద్ ఖాజా, మరికల్ మండల్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, నారాయణపేట మండల ప్రెసిడెంట్ కుతుబుద్దీన్, దామరగిద్ద మండల్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖదీర్, ధన్వాడ మండల్ ప్రెసిడెంట్ సర్ఫరాజ్ అన్సారి, సీనియర్ లీడర్లదితరులు మాధవ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఏదులలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- పాల్గొన్న అధికారులు, సర్పంచ్ పరశురాములు యాదవ్, మండల నాయకులు**

**రేవల్లి ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** ఏదుల మండల కేంద్రంలో రిజర్వాయర్ లోని హెలిపాడ్ దగ్గర పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏదుల గ్రామ సర్పంచ్ పరశురాం యాదవ్ ఉన్నతాధికారులు, మండల నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరశురామ్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపర్చుకోవాలని, రైతులు ధాన్యాన్ని తేమ శాతం ప్రభుత్వం సూచించిన విధంగా వచ్చిన తర్వాతే ధాన్యం అమ్మకాలు జరపాలని సూచించారు. మండల ప్రజలు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల ద్వారానే తమ ధాన్యాలను అమ్ముకోవాలని సూచించారు. రైతులు ప్రభుత్వ నియమాలు పాటించి అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏదుల మండల తహసిల్దార్ తస్కిన్ మోబినా, ఏదుల మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రమేష్, గోపాల్ పేట పిఎసిఎస్ అధికారి రామ్మోహన్ రావు, ఏదుల వ్యవసాయ అధికారిని మోహిత రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యాదగిరి నాయుడు, మండల కాంగ్రెస్ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు జానకిరామ్ యాదవ్, ఉప సర్పంచ్ శేషి రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, మాజీ సింగల్ విండో డైరెక్టర్ రాములు, అనంతపురం కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు అంజి, సర్పంచ్ లక్ష్మి సుల్తాన్, గ్రామ వార్డు సభ్యులు వెంకటస్వామి, శివలీల, కృష్ణ, కాశమ్మ సైదులు, రాముడు యాదవ్, మల్లయ్య యాదవ్, ఉషన్, శేఖర్, క్రిష్ణయ్య, సంజీవరెడ్డి, రాజపురం రాముడు, బాబు రెడ్డి, మధు, పి.వెంకటయ్య, కుందేళ్ళ రాజు, తుపాకీ రాముడు, మంతయ్య రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి



**కొత్తపల్లి ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** నారాయణపేట జిల్లా కొత్తపల్లి మండలం దుప్పటిగట్టు గ్రామం లో ఇంటి నిర్మాణ పనులు జరిగే క్రమంలో మహిళకు కరెంటు షాక్ తగిలి మృతి చెందింది. గురువారం రోజు దుప్పటి గట్టు గ్రామంలో ఈడిగి అనురాధ మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంటికి నీరు పట్టేటప్పుడు మోటర్ వైర్ తగిలి విద్యుత్ షాక్ కొట్టడంతో స్థానికులు మద్దూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు వెల్లడించారని గ్రామస్థులు తెలిపారు. మృతురాలు అనురాధకు ఇద్దరూ కూతుర్లు ఒక కొడుకు ఉన్నాడు. చనిపోయిన అనురాధ కుటుంబానికి గ్రామ పెద్దలు మహేందర్ రెడ్డి 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

# ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**వెల్దండ ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహా రాజ్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పకాడి బస వయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహా విష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను సమాజంలో ప్రతిష్టించాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత భేదాలను పక్కనబెట్టి ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించే సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమని పేర్కొ న్నారు. యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్, అంబేద్కర్ వాది బైరి నరేష్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి జోగు రమేష్‌ల చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వాళ్ళు మాట్లా డుతూ, అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి దిశానిర్దేశం చేస్తుందని, ఆయన ఆలోచనలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్తురి ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపిపి జయ ప్రకాష్, చెర్కూర్ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్, రాచుర్ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ హనుమంత్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పు అపర్ణ తిరుమలరావు,మాదిగల ఐక్యవేదిక మండలాద్యక్షుడు దుళ్ల సామెల్, ప్రధాన కార్యదర్శి మల్లేష్,వార్డు మెంబర్స్ కొమ్ము వేంకటయ్య, దాన్సింగ్ నాయక్, అంజయ్య, బాబురావు యువజన సంఘం సభ్యులు,పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ జిల్లా అక్రిడిడేషన్ కమిటీ తొలి సమావేశం

**- అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ కుష్బూ గుప్తా అధ్యక్షతన నిర్వహణ**







**మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 30 (జనంసాక్షి):** మహబూబ్ నగర్ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ (డిఎంఎసి) తొలి సమావేశం మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిటీ చైర్మన్, కలెక్టర్ కుష్బూ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి అక్రిడేషన్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా అర్హులైన జర్నలిస్టులకు జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ ద్వారా అక్రెడిటేషన్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సమాచార శాఖ,సహాయ సంచాలకులు (డిపిఆర్ఓ) శ్రీనివాస్ జర్నలిస్టుల అక్రిడేషన్ ప్రక్రియ, మార్గదర్శకాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేసే విధానం, అర్హతలు, పారదర్శకతపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమావేశం సానుకూల వాతావరణంలో సాగి, తొలి మీటింగ్ విజయవంతంగా పూర్తయ్యింది. అతి త్వరలోనే కమిటీ రెండవ సమావేశం నిర్వహించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు కార్డుల జారీ ప్రక్రియపై నిర్ణయాలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కాటం నాగరాజు గౌడ్, విజయ్ పి రవికుమార్ ఉమామహేశ్వర రావు, ఎండి జాకీ, కే భాస్కర్ రావు,, చింతకాయల వెంకటేష్, యాది లాల్, భాస్కరాచారి పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

**- అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వినోద్ కుమార్**

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం పెద్దమందడి మండల పరిధిలో పర్యటించిన అదనపు కలెక్టర్, జగత్పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పౌర హక్కుల దినం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పౌర హక్కుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ కీలక సూచనలు చేశారు. ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకొని సమాజ అభివృద్ధికి సహకరించాలని పేర్కొన్నారు. అనంతరం ఆయన మణిగిల్ల, చిన్నమందడి, వెల్టూర్, పెద్దమందడి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో ధాన్యం నిర్వహణపై ఆరా తీసి, రిజిస్టర్లు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా మరియు వేగవంతంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం స్వీకరణలో నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందిగా సూచించారు.

**పెట్రోల్ బంక్‌ల పరిశీలన :**

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ క్షేత్ర స్థాయిలో ఇంధన సరఫరా పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా కొత్తకోట మరియు వెల్టూరు ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులను ఆయన తనిఖీ చేశారు. పెట్రోల్ బంకుల్లో నిల్వలు, సరఫరా విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. వినియోగదారు





లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇంధన సరఫరా నిరంతరం కొనసాగాలని డీలర్లకు సూచించారు. అలాగే, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, పారదర్శకంగా ఇంధన విక్రయాలు నిర్వహించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని డీలర్లకు కీలక సూచనలు చేశారు. డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత, ఇతర అధికారులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల, విద్యార్థుల కృషి ఫలితం 100% ఉత్తీర్ణత



మల్దకల్ ఏప్రిల్ 30 (జనంసాక్షి)ఉపాధ్యాయుల,విద్యార్థుల కృషి ఫలితమే 100 శాతం ఉత్తీర్ణత అని మల్దకల్ మండలంలోని అమరవాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో సర్పంచ్ తూంకృష్ణారెడ్డి అన్నారు. ప్రధానోపాధ్యాయులు నరేష్ మార్గదర్శకత్వంలో, ముందస్తు ప్రత్యేక తరగతుల ప్రారంభం,గ్యాప్ పీరియడ్ సద్వినియోగం,ముందస్తు ప్రణాళిక,రాత్రి వేళల్లో ఇంటింటి సందర్శన పర్యవేక్షణ వంటి అంశాలు మంచి ఫలితాలను ఇచ్చాయని ఉపాధ్యాయులను కొనియాడారు.

100 శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో సాధించిన విద్యార్థులు అక్షయ,అఖిలేశ్ , శివకృష్ణలను సర్పంచ్ శాలువా,జ్ఞాపిక నగదు పారితోషికాలు ప్రథమ స్థానంలో నిలచిన విద్యార్థినికి 2000 రూ.ద్వితీయ స్థానంలో నిలచిన అఖిలేశ్ విద్యార్థినికి 1000 రూ.నగదు అందజేశారు.ప్రతి సంవత్సరం కూడా ఇలాగేప్రోత్సహిస్తామని తెలియజేశారు.ఉపాధ్యాయులు అందరినీ సర్పంచ్,వార్డ్ మెంబర్లు,తల్లితండ్రులు ఘనంగా ప్రశంసించి, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగన్న,వార్డ్ మెంబర్ నాగన్న,తల్లి దండ్రులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అమృత్ పథకంలో చేపట్టిన పనులు పూర్తి చేయండి

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్**



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** వనపర్తిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ అమృత్ పథకంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ మరియు నర్సింగాయపల్లి ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను మున్సిపల్ కమిషనర్ మరియు ఇతర అధికారులతోకలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అదేవిధంగా, వనపర్తి పట్టణంలోని నర్సరీని పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. వేసవి కాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని సూచించారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పదిలో సత్తాచాటిన విద్యార్థులకు సన్మానం

**వడ్డేపల్లి ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన పి.ఎం.శ్రీ జడ్పిహెచ్ఎస్ రామాపురం పాఠశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో పిఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ రామాపురం పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో మొదటి స్థానంలో జీవితేష్ 562, ద్వితీయ స్థానం సానియా 558 తృతీయ స్థానం నిస్సిక 536 జి శైలజ 517 సి నరసింహ 516 గోవర్ధన్ 510 తెలుగు మీడియంలో టి గంగోత్రి 508 మార్కులతో ఉత్తీర్ణత సాధించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారైన శ్రీ బి నరసింహ గారు రామాపురం గ్రామ సర్పంచ్ గారి భర్త అయినా తిక్కన్న గారు తిమ్మాజి పల్లె సర్పంచ్ నగేష్ యాదవ్ గారు పాఠశాల ఉపాధ్యాయులు దేవేందర్ రెడ్డి గారు వీరేశప్ప గారు మాసూమ్ గారు గౌరీ మేడం గారు నాన్ టీచింగ్ స్టాఫ్ సాయిబాబా గారు ఇతర గ్రామ



పెద్దలు పాల్గొని విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను శాలువాతో బొకేతో సత్కరించి భవిష్యత్తులో బాగా కష్టపడి, ఇష్టపడి మరింత మెరుగైన ఫలితాలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించడం జరిగింది. పదవ తరగతి పరీక్షల్లో 65 మంది విద్యార్థులకు గాను 500 మార్కులు సాధించిన విద్యార్థులు ఏడుగురు 400 నుండి 500 మార్కులు సాధించిన విద్యార్థులు 33 మంది ఈ సందర్భంగా గ్రామంలో టపాసులు పేల్చి సంబరాలను నిర్వహించుకోవడమే కాకుండా మిఠాయిలు పంపిణీ చేస్తూ విద్యార్థులను అభినందించడం జరిగింది.

## ప్రతి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం



**- జిటిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తుల్జారం**

**సదాశివపేట ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి పేద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి రూ.25000 ఆర్థిక సహాయం అందిస్తానని 22 వ వార్డు కౌన్సిలర్ గారెల గౌరీదేవి తుల్జారం, జిటిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తుల్జారం స్పష్టం చేశారు. పట్టణంలోని 22వ వార్డు కి చెందిన మహంకాళి మంగమ్మ- శ్రీనివాస్ ల కూతురి వివాహానికి రూ.25,000 పెళ్లి కానుకగా ఇచ్చిన మాట ప్రకారం జిటిఆర్ ఫౌండేషన్ చైర్మన్ తుల్జారం గురువారం అందజేశారు.వార్డులోని ప్రతి నిరుపేద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు నాయకులు గడిల వీరేశం,శ్రీధర్,చోటు,తిరుపతి,రాజశేఖర్,చరణ్,సత్యం,ఇబ్రహీం,ఖలీల్, మౌలానా సబ్,రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి



**ఇటిక్యాల, ఏప్రిల్ 30(జనంసాక్షి):** వానకాలం పంటలు సాగు చేసే రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని ఇటిక్యాల తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం ఇటిక్యాల రైతువేదికలో ఫర్టిలైజర్ దుకాణాల డీలర్లు, ఎరువుల విక్రయదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణానికి వచ్చే రైతులకు ప్రాణమైన ఎరువులు తమ విత్తనాలు విక్రయించాలని ప్రతి దానికి రసీదు ఇవ్వాలని సూచించారు. నాణ్యతలేని విత్తనాలు ఎరువులు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. అలాంటి వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఏఓ రవికుమార్, ఎస్సై రవి రాథోడ్, రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి



**వడ్డేపల్లి ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** రైతులకు నాణ్యమైన విత్తనాలు, మందులు అందించాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ నాగ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం వ్యవసాయ ఆధ్వర్యంలో వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన వ్యవసాయ అధికారి రాధాతో కలిసి మాట్లాడారు. చాలా చోట్ల రైతులకు నాశనగ విత్తనాలు అంట కడుతున్నారని, దానివల్ల రైతులు నాశనం అవుతున్నారని అన్నారు. వ్యాపారులు ఇచ్చే ప్రతి దానికి కచ్చితంగా తమ షాపులో కొనుగోలు చేసినట్లు పెళ్లి ఇవ్వాలని అన్నారు. రైతులు ఎవరి దగ్గర కొంటారో దానికి ఆ షాప్ వారు తప్పనిసరిగా రిసీవ్ ఇస్తే బాగుంటుందని లేకపోతే వారు నష్టపోయాక ఎవరిని అడగాలో తెలియక రైతులు సతమతమవుతున్నారని అన్నారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి జయంతి

**మల్దకల్ ఏప్రిల్ 30 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం నంసింహ స్వామి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆలయ వ్యవస్థాపక వంశీయులు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు దేవాలయంలో అర్చనలు అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకుతీర్థ ప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నరసింహస్వామి దేవాలయం నిర్వాహకులు నామాల కృష్ణ, అరవిందరావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ కార్డులు అందరికీ ఒకేసారి ఇవ్వాలి

**- శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలరాజ్ డిమాండ్**

**శ్రీరంగాపూర్, ఏప్రిల్ 30(జనంసాక్షి):** వనపర్తి జిల్లాలోని వివిధ మండలాలలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజు ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన జర్నలిస్టులు ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులకు మధ్య వారధిగా నిలిచి ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తు ప్రజలకు కాంతిని అందిస్తున్న పాత్రికేయులను అక్రిడేషన్ కార్డు ఇవ్వకుండా ఇష్టానుసారంగా జిల్లాస్థాయి వారికి మాత్రమే ఇవ్వడం కరెక్ట్ కాదని హెచ్చరించారు.అయితే జిల్లాలో కొందరికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు పరిమితం చేసి, మండల స్థాయిలో ఉన్న గ్రామీణ ప్రాంత పాత్రికేయులకు ఇవ్వకుండా రెండవ విడతలో ఇస్తామని నమ్మించడం సరైంది కాదని విమర్శించారు. ఇది గ్రామీణ జర్నలిస్టులకు నష్టం కలిగించే చర్యగా పేర్కొన్నారు. జీత భత్యాలు సరిగా లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలను గుర్తించి, వారి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అక్రిడేషన్ కార్డులను అర్హులైన అందరికీ ఇవ్వాలని శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ బాలరాజ్, కమిటీ సభ్యులుకోరారు.ఒకవేళ అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకపోతే, అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన చేపడతామని హెచ్చరించారు.

## పదవీ విరమణ పొందిన పంచాయతీ రాజ్ ఎఈ

**- రామ్ రెడ్డి దంపతులను సన్మానించిన మాజీ మంత్రి**

**వనపర్తి రూరల్, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** వనపర్తి పట్టణం 30వ వార్డుకు చెందిన పంచాయతీరాజ్ ఎఈ రామ్ రెడ్డి పదవీ విరమణ పొందిన సందర్భంగా గురువారం నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై శాలువాతో రామ్ రెడ్డి హేమలత దంపతులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ్ రెడ్డి తన విధుల్లో నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసి ప్రజలకు విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో కుటుంబ సమేతంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, నాగన్న యాదవ్, నరసింహ, కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, సుబ్బు నందిమల్ల, సయ్యద్ జమీల్, అలీమ్, వంశీ, కుమార్, వినోద్ సంతోష్, అరుణ్, స్థానిక నాయకులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులకు సన్మానం



**వడ్డేపల్లి ఏప్రిల్ 30(జనంసాక్షి):** బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ఆయా విద్యా సంస్థలు విద్యార్థులు సత్తాచాటారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ లోని శ్రీ రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థుల కు ఫలితాల్లో మంచి మార్కులు వచ్చిన సందర్భంగా యాజమాన్యం అభినందనలు తెలిపారు. గురువారం రోజు నర్సింహా పాఠశాలకు చెందిన విద్యార్థులకు మెమెంటోలు ఇచ్చి సన్మానం చేసారు. వారి తల్లి తండ్రులను అభినందించారు.

## బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు సమావేశం



**నిజాంపేట, ఏప్రిల్ 30(జనంసాక్షి):** బాలల హక్కుల రక్షణ కోసం బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, బాలలకు తమ హక్కులు కలిగి ఉండే విధంగా ప్రతి ఒక్కరు వ్యవహరించాలని, మండల ప్రత్యేక అధికారి దేవ్ కుమార్ అన్నారు. నిజాంపేటలోని.. ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. ముందుగా.. బాలల పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేసి మాట్లాడారు.. గ్రామాల్లో బాల్య వివాహాలు, బాల కార్మికుల పై నిఘా.. పెట్టాలన్నారు. బాలలకు తమ హక్కులు కల్పించడం ముఖ్య ఉద్దేశమని, బాల్య వివాహాలు, బాల కార్మికులు లేని మండలంగా తీర్చిదిద్దాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి, ఎంపీడీవో రాజీరెడ్డి, ఎస్సై రాజేష్ సంబంధిత అధికారులు ఉన్నారు.

## నాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ మోతుకు నిర్మల మల్లేశం



**కొల్చారం, ఏప్రిల్ 30,(జనంసాక్షి):** కొల్చారం మండలంలోని కొనాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ మోతుకు నిర్మల మల్లేశం ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ దళారులను నమ్మి మోసపోవద్దనీ, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుణుకుల పల్లి మురళి ధర్ రావు వార్డు మెంబర్లు ఎల్లేశం బండి అంజయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి ఒక రైతు మృతి



**వెల్దుర్తి ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** విద్యుత్, షాక్ తగిలి చికిత్స పొందుతూ ఓ రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధి లోని కుకునూరు గ్రామంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన రైతు గ్యారెల్ల పోచయ్య 50 ఈనెల 27న తన వ్యవసాయ పొలం వద్ద బోరు మోటారు నడవకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ వద్ద బోరు మోటార్కు విద్యుత్ సరఫరా కోసం మరమ్మత్తులు చేస్తుండగా విద్యుత్ షాక్ తగలడం జరిగింది చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రైతు పోచయ్య గురువారం మృతి చెందారు మృతుడికి భార్య పోచమ్మ, ఇద్దరు కుమారులు ఓ కూతురు ఉండగా అందరి వివాహాలు జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు విజ్ఞప్తులు చేస్తున్నారు.

## రసానిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలి



**తూప్రాన్ ఏప్రిల్ 30 (జనంసాక్షి):** రసానిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని శాస్త్రవేత్త భానోత్ నాయక్ తెలిపారు .పోతారం గ్రామంలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు కార్యక్రమం లో పాల్గొని పంట మార్పిడి యూరియా వాడకాన్ని తగ్గించి జీవన ఎరువుల వినియోగం పెంచాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త బానోతు నాయక్, మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి, ఏఈఓ నరేందర్ రైతులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**వెల్దుర్తి ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** మండల పరిధిలోని అప్పాజ్పల్లి గ్రామ సమీపంలో పాండవుల గుట్టపై వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో స్వామివారి జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికీ పంచామృతాలతో అభిషేకలను నిర్వహించారు అలాగే మన్య సూక్త పారాయణం లక్ష పుష్పార్చన మరియు తులసీ దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, శుక్రవారం స్వామివారి కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన లక్ష్మి నరసింహా స్వామి ఆలయ అభివృద్ధికి దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులై స్వామివారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు తెలిపారు భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు

## అనాథ పిల్లలను పిల్లలు లేనివారు దత్తత తీసుకోవచ్చు



**తూప్రాన్ ఏప్రిల్ 30 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో బాగంగా మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో తూప్రాన్ మున్సిపాలిటీలో అనాథ పిల్లలను పిల్లలు లేని తల్లిదండ్రులు (అంగన్వాడీ టీచర్లు) సౌజన్యంతో న్యాయపరంగా దత్తత తీసుకొనుట పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఎంపీడీవో తూప్రాన్ సతీష్ సబ్ ఇన్స్పెక్టర్ గంగరాజు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అమర్ సింగ్ తూప్రాన్ పట్టణ వైద్య సిబ్బంది, తూప్రాన్ పట్టణ పోలీసు సిబ్బంది, అంగన్వాడీ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రుక్మిణి పాండురంగ ఆలయంలో పూజలు చేసిన పీఠాధిపతి



**వెల్దుర్తి ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** మాసాయిపేట మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయం ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రమని పీఠాధిపతి మాధనంద స్వామి భక్తులకు ప్రవచనాలు చేశారు గురువారం ఆలయంలో కొలువైన దేవతామూర్తులకు మాధవానంద స్వామి పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పురోహితులు హరిరంజన్ శర్మ స్వామివారిని ఆలయ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో మాసాయిపేట సర్పంచ్ కృష్ణారెడ్డి మాజీ ఎంపీటీసీ సిద్దిరాములు గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నెలరోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

**- జిల్లా యస్పి, పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మే 1వ తేదీ నుండి 31 వరకు నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజాధనానికి నష్టం కలిగించే ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేపట్టకూడదని హెచ్చరించారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఐకెపి కొనుగోలు కేంద్రం పరిశీలించిన ఎంపీడీవో కడవెరుగు ప్రవీణ్

**- ఏపీఎం పరుశరాములు**



**బెజ్జంకి,ఏప్రిల్30,(జనంసాక్షి):** మండలంలోని దాచారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎంపీడీవో కడవెరుగు ప్రవీణ్, ఏపీఎం పరుశరాములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్,సర్పంచ్ బైర మానసరాజేందర్ తో కలిసి పరిశీలించారు.కేంద్రంలో వడ్లు తూర్పారపట్టే యంత్రాలు,తేమ శాతం కొలిచే యంత్రాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అని అధికారులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. అనంతరం రైతులను వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఐకెపి కేంద్రంలో విద్యుత్ కొరత కారణంగా వడ్ల కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఒగ్గు దామోదర్‌ను కోరగా వారు తక్షణమే స్పందించి త్వరలోనే విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం రైతులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి బాల నర్సు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నాకర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి సురేష్,వార్డు సభ్యులు,హమాలీ కార్మికులు మరియు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ గురుపీఠంలో ప్రముఖులు ప్రత్యేక పూజలు

**- మేనేజర్ లక్ష్మీ అన్నదానం**



**శివ్వంపేట ఏప్రిల్ 30(జనంసాక్షి) :** వైశాఖ శుద్ధ చతుర్దశినీ పురస్కరించుకొని శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో కొలువైన శ్రీగురుపీఠం దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం గురుపరంపర, పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవత మూర్తులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసినీ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, రిటైర్డ్ ఎంఈఓ రమణారెడ్డి, స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీలు గురువారం దర్శించుకొని ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు కూడా దేవాలయం దేవత మూర్తులను దర్శించుకున్నారు. శ్రీ షిరిడి సాయిబాబా కు మధ్యాహ్నం హారతి సమర్పించారు. ఆ తర్వాత ఇండియన్ బ్యాంక్ మేనేజర్ లక్ష్మీ గురుపీఠం వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనీ శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ సాయిబాబా శాలువతో సత్కారించి, బాబా ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్య లక్ష్మి, ట్రస్ట్ సభ్యులు సూర్యకుమార్ గౌడ్ ఉమారాణి దంపతులు, రాజ్యం భిక్షపతి యాదవ్, శ్రీ గురుపీఠం సమన్వయకర్త కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, కొత్త కుమ్మరి శ్రీకాంత్, కొత్త గొల్ల యాదగిరి, అవుసుల సాయిబాబా తదితర భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పట్లూరి నాగరాజు



**సదాశివపేట, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పట్లూరి నాగరాజు గౌడ్‌ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నియమించారు. ఏఐసీసీ సూచనలు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ప్రతిపాదనలు పంపగా, వాటిని జగ్గారెడ్డి ప్రకటించారు.సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పట్లూరి నాగరాజు గౌడ్,మండల అధ్యక్షుడిగా ఒగ్గు శ్రీనివాస్ లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు కట్ట పెట్టినందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అందర్నీ కలుపుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కృషి చేస్తామని తెలిపారు. తమ ఎన్నికలకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, పార్టీ నాయకులకు కార్యకర్తకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపాలిటీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**- నూతన కోఆప్షన్ సభ్యులకు శుభా కాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్చెరు ఏప్రిల్ 30(జనంసాక్షి) :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల పరిధిలో గురువారం నిర్వహించిన నూతన కోఆప్షన్ సభ్యుల ఎంపిక అనంతరం.. మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి నూతనకో ఆప్షన్స్ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమపై నమ్మకంతో కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికకు సంపూర్ణ సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రజలు ఎంతో నమ్మకంతో ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మున్సిపాలిటీల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం మున్సిపల్ చైర్మన్ ప్రమీల, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్లు హరీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతి రెడ్డి, రామచంద్రా రెడ్డి, వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామయపల్లిలో ఉచిత వైద్య శిబిరం




**రామాయపల్లి** మండల పరిధిలో రామాయపల్లి గ్రామంలో గురువారం నగరంలోని మల్లారెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 45 మందికి వైద్య పరీక్షలను డాక్టర్లు సాయి ఉదయ్ సాయి రోహన్లు నిర్వహించారు వారికి అవసరమే మందులను ఉచితంగా పంపిణీ చేశారు కార్యక్రమంలో సర్పంచ్ పావనికి వైద్యులు వైద్య పరీక్షలను నిర్వహించారు గ్రామ చౌరస్తాలో ప్రజలకు వేసవి దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ పావని మహేందర్ ఏర్పాటుచేసి ప్రారంభించారు.

## 62 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** సంగారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న 62 మంది చిన్నారులకు జగ్గారెడ్డి ఉచితంగా సైకిళ్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు తమ కార్యాలయంలో పేర్లను నమోదు చేయించుకున్న విద్యార్థులకు విడతల వారీగా సైకిళ్లు అందిస్తున్నామని వివరించారు. సైకిళ్ళ పంపిణీ సందర్భంగా చిన్నారులతో జగ్గారెడ్డి ముచ్చటించారు. తాము ఇంటి నుంచి పాఠశాలకు పోయి వచ్చేందుకు ఈ సైకిళ్ళు కావాలని అడిగినట్లు విద్యార్థులు జగ్గారెడ్డికి వివరించారు. 25మంది బాలికలు, 37 మంది బాలురకు సైకిల్స్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, జార్జ్ మాథ్యూస్, కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్, మహేష్ ముదిరాజ్, రాజు, సుదీప్ తదితరులు పాల్గొన్నారు

## పరికిబండ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులుగా ఏమ మల్లేష్ కార్యదర్శిగా చెంది అర్జున్ ముదిరాజ్‌లు**

**- కులవృత్తి సంక్షేమ ఫలాల కోసం నిరంతరం కృషి చేద్దాం**

**- జాతి ప్రజల కోసం క్రమశిక్షణతో అంకిత భావంతో పనిచేస్తాం**

**మనోహరాబాద్ ఏప్రిల్ 30 (జనంసాక్షి) :**
మనోహరాబాద్ మండలం పరికిబండ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులు గా ఏమ మల్లేష్ ముదిరాజ్,ఉపాధ్యక్షులు గా తలారి రమేష్ ముదిరాజ్ కార్యదర్శిగా చెంది అర్జున్ ముదిరాజ్, కార్యవర్గం సభ్యులుగా చింతల మహేష్, పిట్ల శేఖర్,గోసు సత్యనారాయణ, చింతల ప్రశాంత్, బౌరంపేట పెద్ద కృష్ణ, తలారి సిద్ధిరాములు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలను సొసైటీ ఎలక్షన్ అధికారి రామా గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, చింతల ఆనంద్ ముదిరాజ్, మడుగు పెంటేష్ ముదిరాజ్, పిట్ల కృష్ణ ముదిరాజ్,ఏమ నాగరాజు ముదిరాజ్, పిట్ల ఆంజనేయులు ముదిరాజ్, మడుగు ఆంజనేయులు ముదిరాజ్, మరియు ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశము

**నార్సింగి, ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నార్సింగి మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం మండల ప్రత్యేక అధికారి నీలిమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం లో బాల్య వివాహాల నిర్మూలన, బాలకార్మిక నిర్మూలన, బాలలపై లైంగిక వేధింపుల నిర్మూలన పై సమావేశం నందు విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎస్సై సుజన, వైద్యాధికారి రవికుమార్, నార్సింగి గ్రామ సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశం గౌడ్ వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉప్పల మల్లేశంను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి



**మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 30, (జనంసాక్షి) :** మెదక్ పట్టణానికి లిచెందిన ఉప్పల మల్లేశం భార్య ఉప్పల విజయలక్ష్మి బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా నాయకులు, నియోజక వర్గ ఇన్‌చార్జి కంఠరెడ్డి. తిరుపతిరెడ్డిలి గారు గురువారం మల్లేశంను పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేశం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి మనోధైర్యం చెప్పారు. విజయలక్ష్మి ఆకస్మిక మరణం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ పరామర్శలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జికి ఘనంగా వీడ్కోలు పలికిన బార్ అసోషియోషన్



**చేర్యాల ఏప్రిల్ 30, (జనంసాక్షి):** చేర్యాల కోర్టు ఇంచార్జ్ జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న వేముగంటి తరణికి చేర్యాల బార్ అసోషియోషన్ ఆధ్వర్యంలో గురువారం రోజు ఘనంగా సన్మానించి వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా బార్ అసోషియోషన్ అధ్యక్షులు ఆరెల్ల వీం మల్లయ్య మాట్లాడుతూ.. చేర్యాల కోర్టుకు తరణి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో చేర్యాల బార్ అసోషియోషన్ ప్రధాన కార్యదర్శి మేరుగు రమేష్,ఉపాద్యక్షులు కాటం సురేందర్,సహాయ కార్యదర్శి పొన్నం సురేష్,కోశాధికారి గుస్క వెంకటేశం,సీనియర్ న్యాయవాదులు బూర్గు యాదగిరి గౌడ్,ఆరెల్ల మహేందర్, తాటికొండ ప్రణీత్ ,గూడెం శ్రీధర్, నల్లగొండ సంతోష్ మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన వ్యక్తి గుర్తించిన పోలీసులు



**చేర్యాల ఎప్రిల్ 30(జనంసాక్షి):** ఇటీవల చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తిని చేర్యాల పోలీసులు గుర్తించారు. చేర్యాల ఎస్సై గూడ అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సిద్ధిపేట పట్టణంలోని హనుమాన్ నగర్ కు చెందిన చింతల వెంకటేష్(38) గా తెలిపారు.

## మహిళల భద్రత కోసమే షీ టీం




**మెదక్, ఏప్రిల్ 30 (జనంసాక్షి):** మహిళల భద్రత కోసం షీ టీమ్స్ పనిచేస్తుందని సర్పంచ్ బెండ వీణ అన్నారు. గురువారం మెదక్ మండల పరిధిలోని బాలనగర్ లో ఉపాధి కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీణ సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, స్టాకింగ్ వంటి వేధింపులకు గురైన మహిళలు ధైర్యంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య, విజయ్, ప్రమీల, విజయ రాణి పాల్గొని భద్రతా చర్యలపై వివరించగా, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్తులు హాజరయ్యారు.

## రాత్రి 9 తర్వాత మద్యం విక్రయిస్తే చర్యలు

**శివ్వంపేట ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** శివ్వంపేట మండలం చండి గ్రామంలో రాత్రి 9గంటల వరకు మాత్రమే మద్యం విక్రయించాలని గ్రామ సర్పంచ్ గైనిబైటి ప్రవీణ్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ తీసుకున్న నిర్ణయం ప్రకారం ఎవ్వరైనా రాత్రి 9 తర్వాత మద్యం అమ్మకాలు చేపడితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ సర్పంచ్ గైని బైటి ప్రవీణ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గురువారం గ్రామంలోని ప్రతిషాప్‌కు తిరిగి నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో సందిల శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్ ఆంజనేయులు, నాగరాజు, నాయకులు నల్లవల్లి కృష్ణ, ఎంచర్ల రాజశేఖర్ యాదవ్ తదితరులు ఉన్నారు.



# పేద ప్రజల ఎన్నో ఏళ్ల కళ ప్రజాపాలన.. సీఎం నాయకత్వంలో నెరవేరినది

**గట్టు, ఏప్రిల్ 30 (జనంసాక్షి);** గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని లింగాపురం, చిన్నోనిపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరయ్యారు.గట్టు మండల పరిధిలోని చిన్నోనిపల్లి గ్రామంలో 2 ఇందిరమ్మ ఇళ్లు నేడు ఇల్లు నిర్మాణం చేసుకొని నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే తనయుడు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించరు. నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డి గారికి కానుకను అందజేశారు. ఎమ్మెల్యే తనయుడు లబ్ధిదారులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.



**ఎమ్మెల్యే తనయుడు గారు మాట్లాడుతూ......**

నూతన ఇందిరమ్మ ఇల్లు ను ప్రారంభించిన లబ్ధిదారులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేశారని తెలియపరిచారు.వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులను తో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకోవడం పట్ల హర్షం వ్యక్త పరిచారు. గద్వాల నియోజకవర్గంలో మొదటి విడత లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి. దాదాపుగా 2000 పైగా ఇండ్లు నిర్మాణం పనులు కొనసాగుతున్న. త్వరగా ఇంటి నిర్మాణం పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేయాలి. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదింటి ప్రజల సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి గారి తో సాధ్యమైనది అని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహాలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా అపోహ పడవద్దండి. రెండో విడతలో త్వరలో కూడా అర్హులైన లబ్ధిదారులు కు మంజూరు ఏవిధంగా కృషి చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మాణానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం శ్రీ రేవంత్ రెడ్డి గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి గద్వాల నియోజకవర్గ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియపరిచారు.

**ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూ...**

ఎన్నో ఏళ్ళు గా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది. మేము ఎల్లప్పుడూ సీఎం,మంత్రి గారికి మా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారికి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, సర్పంచ్ దేవేందర్, నాయకులు నవీన్ రెడ్డి, జంబు వెంకటేష్, జయరాం గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకరి జ్యువెలర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**- రిబ్బన్ కట్ చేసి చలివేంద్రం ప్రారంభించిన ఏఎస్ఐ ఆండాలు**

**కొడిపల్లి ఏప్రిల్ 30, (జనంసాక్షి):** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొడిపల్లి లో శ్రీకరి జువెలర్స్ & పాన్ బ్రోకర్స్ ఆధ్వర్యంలో కొడిపల్లి స్థానిక ఏఎస్ఐ ఆండాలు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. గురువారం సంత కావడంతో సంతకు వచ్చిన ప్రజలకు చల్లని నీరు మజ్జిగ అందించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ... రోజురోజుకు ఎండల ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో శ్రీకరి జ్యువెలర్స్ యజమాని నాగరాజు చారి, ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహాన్ని తీర్చడం గర్వించదగ్గ విషయం అన్నారు. కొన్ని ఏళ్ల క్రితం వేసవికాలం వచ్చిందంటే చాలు ఎందరెందరో దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చడానికి ముందుకొచ్చే వారన్నారు. ప్రస్తుతం హోటల్ కి వెళ్లి గ్లాసేడు నీళ్లు తాగాలన్న 20 రూపాయలు బాటిల్ కొని తాగాలంటున్న యజమానులు ఉన్నారు. త్రాగే నీటితో కూడా వ్యాపారం చేస్తున్నారు అన్నారు. ఇలాంటి సమయంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహం తీరుస్తున్నందుకు నాగరాజు చారిని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు కొందరు దాతలు ముందుకు వచ్చి నిర్వహించడం ద్వారా ప్రజలకు మంచి చేసినవారు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో జహీర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజీవ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పోల నవీన్, చంద్రం వెంకటేష్ గౌడ్, ఓం విశ్వకర్మ టీవీ ఛానల్ ఎండి కొండోజు నరసింహ చారి, గ్రామ పెద్దలు పునరీకం గౌడ్, సత్యనారాయణ గౌడ్, జగన్,మాసన్న గారి హరీష్, గుడ్డంల రాజశేఖర్, శ్రీకాంత్ గౌడ్, తోపాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# పది ఫలితాలలో శనిగరం విద్యార్థుల ప్రభంజనం

**కోహెడ ఏప్రిల్ 30 (జనంసాక్షి):** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని శనిగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 54 మంది విద్యార్థులకు గాను 54 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 100 శాతాన్ని సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. మండలంలోనే అందరి విద్యార్థుల కంటే అత్యధిక మార్కులు సాధించి మండల స్థాయిలో కడవ సంజన 579 మార్కులతో ప్రథమ స్థానాన్ని, ఠాకూర్ శ్రీనిధి 577 మార్కులతో ద్వితీయ స్థానాన్నిసాధించింది. అలాగే పాఠశాల స్థాయిలో ఇద్దరు విద్యార్థినిలు తుప్పారి అక్షయ దుర్గ, సనుఫా తబసుమ్ లు 575 మార్కులతో తృతీయ స్థానం లో నిలిచారు. అలాగే 550 మార్కులకు పైగా 27 మంది విద్యార్థులు, 500 మార్కులకు పైగా 19 మంది విద్యార్థులు, 450 మార్కులకు పైగా 6 గురు విద్యార్థులు, 400కు పైగా ఇద్దరు విద్యార్థులు మార్కులను సాధించి మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, విద్యా బోధన చేసిన ఉపాధ్యాయ బృందాన్ని సర్పంచ్ లింగంపల్లి లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మానువాడ సరళ, ఏఎపిసి చైర్ పర్సన్ సిరికొండ శ్యామల, గ్రామస్తులు, తదితరులు అభినందించారు.









## మెదక్ జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఆదర్శం

**- మహిళ,శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి : వల్లేటి ప్రేమ్ చంద్**

**- రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్ తనిఖీ**






**నర్సాపూర్ ఏప్రిల్ 30 (జనంసాక్షి) :** మెదక్ జిల్లాలో అంగన్వాడీల పనితీరు ఆదర్శంగా ఉందని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్‌ను మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నోడల్ అధికారి వల్లేటి ప్రేమ్ చంద్ తనిఖీ చేసి అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పోషక విలువలున్న ఆహార పదార్థాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో తల్లీబిడ్డలకు సంపూర్ణ పోషకాహారం అందించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడి కేంద్రం ఆవరణలో సేంద్రియ ఎరువులతో పండిస్తున్న కూరగాయల తోటను చూసి సంతోషం వ్యక్తం చేసి అంగన్వాడి టీచర్ ను అభినందించారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



**మల్దకల్ ఏప్రిల్ 30(జనంసాక్షి):** మండల కేంద్రంలోని వేసవి ఫుట్బాల్ క్రీడా శిక్షణ శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,గద్వాల్ ఇండోర్ స్టేడియం పిడి బషీర్, పిడి జితేందర్,గద్వాల్ ఫుట్బాల్ కోచ్ విజయ్ చేతుల మీదుగా ఈ క్యాంపును ప్రారంభించారు.సర్పంచ్ మాట్లాడుతూ ఈ వేసవి శిబిరాన్ని గ్రామీణ ప్రాంతాల బాలబాలికలందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇంచార్జి(కోచ్) లక్ష్మణ్ ఇతర పిఈటిలు మార్నింగ్ వాకర్స్, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని నడిపించేది కార్మికశక్తే..!

ప్రపంచాన్ని నడిపించేంది కార్మిక శక్తి. శ్రమ జీవుల రెక్కల కష్టం మీద ఆర్థిక వ్యవస్థ నడుస్తోంది. ఎన్ని పరిశ్రమలు స్థాపించినా నడిపించే నావికుడు శ్రామికుడే. వారి చెమట చుక్క చిందనిదే ఏ ఉత్పత్తి బయటకు రాదు. అటువంటి కార్మికుల రక్షణ కోసం ఎన్నో చట్టాలు చేస్తున్నా.. అనాదిగా అణిచివేతకు గురవుతునే ఉన్నాడు శ్రామికుడు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం జరుపుకునే పండుగ ఏదైనా ఉందంటే అది 'మే డే' అని చెప్పాలి. ప్రతిఒక్కరికీ ఓ రోజు ఉన్నట్టే కార్మికులకు ఒకరోజు ఉంది. అదే ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే). కార్మికుల తమ హక్కులను గుర్తు చేసుకునే రోజు ఇది. శుక్రవారం 'మేడే' సందర్భంగా ' జనంసాక్షి' ప్రత్యేక కథనం..






- చట్టాలు ఎన్ని ఉన్నా అణచివేతదే పైచేయి
- కార్మికుల హక్కులను గుర్తు చేసేదే మే డే
- సక్రమంగా అమలుకాని కార్మిక చట్టాలు
- వలసల నివారణకు చర్యలు శూన్యం
- నేడు మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 30 (జనం సాక్షి):**

ఎన్నో పోరాటాలు చేసి, సాధించిన విజయానికి ప్రతీకగా కార్మిక లోకం చేసుకునే పండుగ మేడే. రక్తాన్ని ఇంధనంగా ధారపోస్తూ బతుకు బండిని లాగించే శ్రామికులు.. ప్రతి చెమట బొట్టూ సంబరం చేసుకునే రోజిది. సంఘటితంగా పిడికిలి బిగిస్తే సాధించలేనిది లేదని ఎలుగెత్తి చాటే సంబరం.. ఇంతటి ప్రాధాన్యత ఉన్న మేడే కల సాకారమై ఇన్నేళ్ళు గడిచినప్పటికి చాలామంది కార్మికులకు వారి వేడుకల రోజు గురించి తెలియదంటే ఆశ్చర్యం వేస్తుంది. కార్మిక చట్టాలు, ప్రభుత్వ పథకాలు ఎన్ని ఉన్నప్పటికీ శ్రామికుడి జీవితం మాత్రం శ్రమకే అంకితమవుతుంది. ఆధునికీకరణ,సౌకర్యాల మెరుగుతో కార్మికులకు ఉపాధి చూపించే ఎన్నో వృత్తులు కనుమరుగవుతున్నాయి. గతంలో కార్మికులు యాజమాన్యాల చేతిలో కీలుబొమ్మలుగా ఉండేవారు. తమ సంక్షేమం కానీ స్వలాభం గానీ చూసుకోకుండా యాజమాన్యాలకు లాభం చేకూర్చడమే నాటి కార్మికుల విధి. 1886కు ముందు కార్మికులకు ప్రత్యే కించి ఎటువంటి చట్టాలు లేవు. కార్మికుడు పనిచేసే చోట కనీస సౌకర్యాలు ఉండేవి కావు. కార్మికుడు ఉదయం పనికి వెళ్లడమే కానీ.. తిరిగి ఎప్పుడు వస్తాడో అతడికే తెలిసేది కాదు. పని నుంచి బయటకు రావాలంటే ఆ సంస్థ యజమాని దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండాల్సి వచ్చేది. కార్మికులకు తమ కుటుంబ పరిస్థితి, సంక్షేమం చూసుకునే అవకాశం కూడా ఉండేది కాదు. రోజుకు కనీసం 15 నుంచి 18 గంటలు పనిచేసేవారు. ఎక్కువ సమయం పనిచేసే కార్మికులు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే దాడులకు దిగేవారు.నోరు మెదపకుండా పనిచేయాలంటే ఒంట్లో సత్తువ ఉండేది కాదు. ఇలా కార్మికులు ఎన్నో కష్టాలు పడ్డారు. కానీ ఇలా ఎన్నాళ్లు? కష్టాలు పడేకంటే పోరాటం చేయడమే నయమని భావించి ఎదురుతిరిగి పోరాడడం ఆరంభించారు. 1986 మే ఒకటిన అమెరికా దేశంలోని చికాగోలో కార్మికులు తమ హక్కులు, ఎనిమిది గంటల పని దినం కోసం నిరసనకు దిగారు. దీన్ని సహించలేని యాజమాన్యాలు ప్రభుత్వంతో కలిసి నిరసనకారులపై పోలీసు కాల్పులు జరిపించాయి. ఈ దాడుల్లో చాలామంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. నిరసన చేపట్టిన కార్మిక నాయకులను యాజమాన్యాలు పనిలో నుంచి తీసేశాయి. కొంతమందినైతే ఉరి తీశాయి. అయినప్పటికీ కార్మికులు వెనక్కు తగ్గలేదు. దీంతో ప్రపం చంలోని వివిధ దేశాల్లో ఇదే స్ఫూర్తితో ఉద్యమాలు, పోరాటాలు మొదలయ్యాయి. రోజు రోజుకూ అవి ఉధృతం కాసాగాయి. దీంతో ప్రభుత్వాలకు దిగిరాక తప్పలేదు. కార్మికుల న్యాయపరమైన ఎనిమిది గంటల పని వేళలకు అంగీకరించాయి. ఇది కార్మిక వర్గం తొలి విజయం. కార్మికులు సాధించిన తొలి విజయానికి ప్రతీకగా కార్మికులు మే ఒకటిన కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటూ వస్తున్నారు.



**బరువు మోస్తేనేగానీ బతుకు నడవదు**

కార్మికుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగించే శ్రీశ్రీ మాటలు. సందేశాలు కార్మికుల చుట్టూ తిరుగుతుంటాయి. ప్రస్తుతం కార్మికులు మండేఎండలో నిప్పుల కుంపటిలో పని చేస్తున్నారు. కార్పొరేట్ కంపెనీలు పెద్దపెద్ద మాల్స్ నిర్వహిస్తున్నారు. ఫలితంగా చిన్నచిన్న వృత్తిదారులకు ఉపాధి అవకాశాలు దారుణంగా దెబ్బతింటు న్నాయి. ముఖ్యంగా వడ్రంగి స్వర్ణకార వృత్తిదారుల పరిస్థితి కార్పోరేట్ రంగప్రవేశం కారణంగా దయనీయంగా మారింది .తలుపులు, గుమ్మాలు, కిటికీలు వంటివి కార్పొరేట్ సంస్థలే తయారుచేస్తున్నాయి. ఇంకా అల్యూమినియం సిమెంట్ తదితర మెటీరియల్లో వడ్రంగి వృత్తిదారులు తయారుచేసే ద్వార బంధాలు, కిటికీలు వంటివి మార్కెట్లో లభిస్తున్నాయి. ఇదే పరిస్థితి స్వర్ణకార వృత్తిదారులు ఎదుర్కొంటున్నారు. బంగారు ఆభరణాల తయారీతో ఉపాధి పొందే స్వర్ణకారులకు కార్పొరేట్ రాక కారణంగా పనిలేకుండా పోయింది.

పెద్ద పెద్ద జ్యూయలర్ షోరూంలలో రకరకాల డిజైన్లతో నగరాలు, పట్టణాలలో భారీ షోరూంలు తెరవడంతో స్వర్ణకారుల చేతికి పనిలేకుండా పోయింది. వెల్డింగ్ పనులు నిర్వహించే వెల్డర్లు, ఎలక్ట్రికల్ పనులు చేసే ఎలక్ట్రిషియన్లు ఆధునికీకరణం కారణంగా ఉపాది అవకాశాలు తగ్గుతున్నాయి. తాపీమేస్త్రీలు ఎండనక, వాననక పనిచేస్తూ ప్రమాదాల బారిన పడుతూ అంతంత మాత్రంగా జీవనోపాధి పొందుతున్నారు. కార్పొరేట్ కంపెనీల రేడీమేడ్ వస్తువుల తయారీతో దెబ్బతిన్న తమను ఆదుకోవాలని కార్మికులు కోరుతున్నారు.

## ఎండమావిగా కార్మికుల అభివృద్ధి

**జయరాజ్, సిపిఎం జిల్లా కార్యదర్శి**



జిల్లాలో కార్మికుల సంక్షేమం ఎండమావిగా మారింది. ఉన్నప్పుడు జిల్లా వాసులకు ఒరిగింది శూన్యం. మూతపడ్డ పరిశ్రమలను ప్రభుత్వం తెరిపించకుండా కొత్త పరిశ్రమల పేరుతో రైతుల నుంచి వేలాది ఎకరాలను తీసుకుని ప్రభుత్వం రియల్ వ్యాపారం చేయాలనుకున్న ఆలోచనను విరమించుకోవాలి. కార్మిక హక్కులను కాలరాస్తే అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు చేయక తప్పదు.

## ఐక్యంగా ముందుకు సాగుతాం

**రమేష్ గౌడ్ , రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు**



దేశంలో కార్మికవర్గం పలు సమస్యలను ఎదుర్కొంటున్నది. మంచి లాభాల్లో ఉన్న సంస్థలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవే టీకరణ అయితే ఆ సంస్థల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు, కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదు. ముఖ్యంగా కార్మికుల హక్కులు హరించుకుపోతాయి. కార్మిక వర్గం ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకోవచ్చు.

## హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

**తాజుద్దీన్, సిపిఐ జిల్లా కార్యదర్శి**



పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను ప్రభుత్వం కార్మికులను అందకుండా చేస్తుంది. కోర్టులు ఇచ్చిన తీర్పులు కూడా లెక్కచేయకుండా పెట్టుబడిదారీ విధానాలకు కొమ్ము కాస్తున్నాయి. రోజువారీ పనిదినాలుగా ఎని మిది గంటలు పని చేయాల్సి ఉన్నా నేటికీ 10 నుండి 12 గంటలు పని చేస్తున్న దుర్భర స్థితి నేటికీ నెలకొంది. మహిళా కార్మికులకు చట్టాలు అమలు చేయడం లేదు. మహిళలకు 180 రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోర్టులు చెప్పినా అమలుకు నోచుకోకపోవడం దురదృష్టం. ఇఎస్ఐ, పీఎఫ్, ఇన్సూరెన్స లాంటి సౌకర్యాలు కార్మికులకు ఎక్కడా అమలు చేయడం లేదు. మరిన్ని పోరాటాలు చేసి కార్మికులంతా ఏకమై ముందుకు సాగుతూనే హక్కులు సాధించుకునేందుకు అవకాశం ఉంటుంది.